



# తెహల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం






హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 91 | గురువారం ,7 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


## ఫేజ్--2, 3కి
# అనుమతులివ్వండి

**కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**

- ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి
- ఎయిర్‌పోర్ట్--ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్--3 కింద చేపట్టండి
- కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ
- మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోనున్నట్లు వెల్లడి
- అరగంట పాటు కేంద్రమంత్రి, ముఖ్యమంత్రి సమావేశం



**హైదరాబాద్, మే 6**

హైదరాబాద్ మెట్రో ఫేజ్--2 కు ఆమో దం తెలపాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్ట ర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్--2 సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించా మని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో కేంద్రమంత్రి ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మెట్రో ఫేజ్--2, మెట్రో ఫేజ్--3 పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం లో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్- 2, ఫేజ్--3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రో ఫేజ్--1ను ఎల్ అండ్‌టీ ఎంఆర్‌హెచ్‌ఎల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్- -1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో ఫేజ్--2, ఫేజ్-3 విస్తరణ సులువవుతుంద న్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు



## సీవీడ్ ఆదాయంపై ఎకనమిక్
# మోడల్ సిద్ధం చేయండి

- తీరప్రాంతాల్లో సముద్ర నాచు పెంపకంపై అవకాశాలు
- న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల తయారీలో సీవీడ్ కీలక ముడిసరుకు
- రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జీ మహిళల సీవీడ్ ఫార్మింగ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష


**అమరావతి,మే6**

రాష్ట్రంలోని సముద్ర నాచు ఉత్పత్తులు, విలువ జోడింపు తదితర అంశాల్లో మహిళలు ఆదాయాన్ని ఆర్జించేందుకు వీలుగా ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో సీవీడ్ ఫార్మింగ్ తో స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకారులకు అదనపు ఆదాయాల కల్పనపై సీఎం సమీక్ష నిర్వహించారు. సీవీడ్ కల్టివేషన్ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళల ఆదాయ మార్గాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఏపీలోని సముద్ర తీరప్రాంతాల్లో సీవీడ్ కల్టివేషన్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు సెంట్రల్ సాల్ట్ మెరైన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తదితర సంస్థల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వర్చువల్ గా మాట్లాడారు.

## అర్ధరాత్రి మహిళా పోలీస్ కమిషనర్
# సంచలన ఆపరేషన్

**కమిషనర్ గా ఛార్జ్ తీసుకున్న మొదటి రోజే ఫీల్డ్ లోకి వెళ్లిన సుమతి**

**తెహల్కా, హైదరాబాద్:**



అరాచకాల ప్లేస్ గా ఉన్న దిలుఖ్ నగర్ బస్టాండ్ కు అర్ధరాత్రి ఒంటరి గా ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఓ మహిళా కమిషనర్ గా కాకుండా, సగటు మహిళా గా బస్టాండ్ లో బస్ కోసం నిల్చున్న సుమతి. కమిషనర్ అని తెలియక, సగటు మహిళకు ఎదురయ్యే వేధింపులను ఆమె ఫేస్ చేసింది. సుమతిని 40 మంది పోకిరీలు చుట్టూ ముట్టిరకరకాల అసభ్య ప్రశ్నలతో ఇబ్బందులు పెట్టిన ధైర్యంగా ముందుకుసాగారు. అర్ధరాత్రి 12 నుండి తెల్లవారుజామున 3 గంటల వరకు పోలీస్ పెట్రోలింగ్ వాహనం రాకపోవడం గమనార్హం. సుమతి నీ చుట్టుముట్టిన పోకిరిల్లో ఎక్కువ మంది విద్యార్థులే అందులోనూ మద్యం మత్తు, గంజాయి మత్తులో ఉన్న యువకులు ఉన్నారు. చివరికి 3. 30 కు అటు వైపు బీట్ కానిస్టేబుల్ రావడంతో సుమతి కమీషనర్ అని తెలవడంతో ఒక్కసారి వారు ఉలిక్కిపడ్డారు. 40 మంది పోకిరీలను అదుపులోకి తీసుకుని అందరికీ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చదువుకోవాల్సిన యువకులు రాత్రి వేళల్లో పోకిరి చేష్టలు ఎక్కువగా హాస్టల్స్ ఉండటం వల్ల ఈ తరహా పోకిరీలు ఎక్కువ అయినట్టు ఆమె గుర్తించారు.

## ఫీజుల నియంత్రణకు
# చట్టం తీసుకురావాలి

- కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్లు దండుకుంటున్నాయన్న కవిత
- సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు

**హైదరాబాద్,మే6,**




విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు దండుకుంటున్నాయని, వీటిని నియంత్రించకపోతే రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు. విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్నప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు.


## పాపికొండల యాత్ర
# నిలిపివేత

**ఈదురుగాలులు, అకాల వర్షాల కారణంగా యాత్ర నిలిపివేత**

**హైదరాబాద్,మే6,**



తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు అధికారులు చేదువార్త చెప్పారు. గోదావరి నదిలో అత్యంత ఆదరణ పొందిన 'పాపికొండల విహారయాత్ర'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జలవనరుల శాఖ ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండటంతో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ యాత్రను రద్దు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.



## కోల్‌కతాలో బుల్డోజర్
# కలకలం

- కోల్‌కతా న్యూ మార్కెట్‌లో బుల్డోజర్‌తో టీఎంసీ ఆఫీసు కూల్చివేత

**ఇంటర్నెట్ డెస్క్,మే6**

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి సెంట్రల్ కోల్‌కతాలోని చారిత్రక హాగ్ మార్కెట్ (న్యూ మార్కెట్) సమీపంలో కొందరు వ్యక్తులు బుల్డోజర్‌తో ఓ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ ఘటనతో వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురై దుకాణాలు మూసివేసి అక్కడి నుంచి పారిపోయారు.

## రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు
# 17వ ఎస్ఐపీబీ ఆమోదం

### విశాఖలో రూ.1 లక్ష కోట్లతో
### రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్

**అమరావతి,మే6,(**



రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ. 1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ. 51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది

## రైతు డిక్లరేషన్ పేరిట
# కాంగ్రెస్ నయవంచన

**రైతు సంగ్రామ సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీఆర్**

- వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ రైతు సంగ్రామ సదస్సు
- కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ఒక నయవంచన అని వెల్లడి
- రైతుల సంక్షేమం కోసం రేవంత్ ఢిల్లీ నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాలేదని విమర్శ
- కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్ పత్రం--- బక్వాస్ ముచ్చట

**వరంగల్,మే6**



వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# శబరిమల సెగ..

- కేరళ ఎన్నికల్లో ఇద్దరు దేవస్వం శాఖ మంత్రుల ఓటమి
- విజయన్ ప్రభుత్వంలో పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ పరాజయం

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగలగా, ఇప్పుడు కీలకమైన ప్రశ్న రాజకీయ వర్గాలను తొలిచేస్తోంది. పినరయి విజయన్ ప్రభుత్వంలో రెండు దఫాలుగా దేవస్వం (దేవదాయ) శాఖను పర్యవేక్షించిన ఇద్దరు సీనియర్ మంత్రుల ఓటమికి శబరిమల వివాదానికి ఏమైనా సంబంధం ఉందా?

# ఫేజ్--2, 3కి అనుమతులివ్వండి

**మొదటి పేజీ తరువాయి**

మెట్రో విస్తరణ సజావుగా కొనసాగేందుకు ఫేజ్--×ను ఎల్ అండ్ టీ మెట్రో రైలు హైదరాబాద్ సంస్థ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం ఫేజ్--× ప్రభుత్వ పరిధిలో ఉండటం వల్ల ఫేజ్--××, ఫేజ్--××× పనులు మరింత వేగవంతంగా అమలు కావచ్చని పేర్కొన్నారు.అలాగే, నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్జీఐ విమానాశ్రయం--భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్--×××గా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికను కూడా ఇప్పటికే సమర్పించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె. శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారు ఎన్.వి.ఎస్. రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాల నగరంగా తీర్చిదిద్దేందుకు మెట్రో విస్తరణ కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ నయవంచన

**మొదటి పేజీ తరువాయి**

'ఏ ఊరికైనా వెళ్దాం.. రైతులందరికీ రుణమాఫీ జరిగిందంటే తాను పదవికి రాజీనామా చేస్తా. 'నా ఛాలెంజ్‌ను రేవంత్‌రెడ్డి స్వీకరిస్తారా..? మంత్రి తుమ్మల స్వీకరిస్తారా..?' అని కేటీఆర్ సవాల్ విసిరారు. రుణమాఫీ చారాన, టోపీ బారాణాగా మారింది, రైతులు రుణమాఫీ కోసం బ్యాంకుల్లో పురుగుల మందులు తాగిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవన్నారు.. ఢిల్లీకి మాత్రం మూటలు మోసుకెళు_న్నారు.మూటలు మోసుకెళ్లే రేవంత్‌కి యూరియా బస్తాలు తెచ్చే తెలివి లేదు' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రైతులు కాళ్లు పట్టుకోవద్దని.. కాలర్ పట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మక్కలు, ధాన్యం కొనుగోలుకు రైతులు పడిగాపులు పడుతున్నారని, లక్సెట్టిపేటలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకటి రోజులు మళ్లీ వచ్చాయని విమర్శించారు. మక్కలు కొనకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కలవుతుందని హెచ్చరించారు.మోటార్లకు మీటర్లు పెట్టమంటే కేసీఆర్ కేంద్రంతో లొల్లి పెట్టుకున్నా రని, ఇప్పుడు రేవంత్ మీటర్లు పెట్టడానికి ఒప్పుకున్నారన్నారు, రైతులు కాంగ్రెస్ నయవంచనకు బలి కావద్దని, రైతులు గుండె ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో రాబందు రాజ్యం పోతుందని, కేసీఆర్ రైతుబంధు రాజ్యం తిరిగి వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

**రైతుల ప్రాణాలు గాలిలో దీపాలా**

మంచిర్యాల జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద.. రెండు వేర్వే రు సంఘటనల్లో నలుగురు రైతు లు మృతిచెందడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రైతుల ప్రాణాలు గాలిలో దీపాలా..? అని కాంగ్రె స్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వారాల తరబడి పండించిన పంట కొనకుండా ప్రభుత్వం అలసత్వం వహిస్తోం దని మండిపడ్డారు. మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడ్డ రైతులకు మెరుగైన వైద్య సహాయం అం దించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.మూడురోజుల్లో వివిధ కొనుగోలు కేంద్రా ల వద్ద ఏడుగురు రైతులు మరణించారని.. అవన్నీ సర్కార్ హత్యలేనని ఆరోపించారు. కేసీఆర్ పరిపాలనలో రైతులను, వ్యవసాయ రంగాన్ని దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలిపితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంతా ఆగమైందన్నారు. దేశంలో రైతును బాగా చూసుకున్న నాయకుడు కేసీఆర్ మాత్రమేనని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నాయ కత్వంలో రైతు ప్రగతి విప్లవం సృష్టించామన్నారు.10 ఇళ్లలో రైతులకు ఐదు లక్షల రూపాయల కోట్లు ఖర్చు పెట్టాడని చెప్పారు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లు తెచ్చి సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచితే, ప్రస్తుత ప్రభుత్వం ఇసుక కోసం పొలాలకు నీళ్లు ఇచ్చే చెక్ డ్యాంలను పేల్చి వేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు భూము ల రేట్లు భారీగా పెరిగితే ఇప్పుడు భూము ల రేట్లు పూర్తిగా తగ్గిపోయాయని కేటీఆర్ అన్నారు.
రైతులు కష్టపడి పండించిన పంటలను కొనేందుకు అనేక సాకు లు వెతుకుతున్నారని విమర్శించారు. ఎకరానికి 26,500 రైతులకు ప్రభుత్వం బాకీ పడిందని, ఇచ్చిన వరంగల్ రైతు డిక్లరేషన్ హామీల ప్రకారం ఆ మొత్తం రైతులకు చెల్లించేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు.రాబందు కాంగ్రెస్ పాలనలో 1000 మంది రైతులు చనిపోయా రని, రోడ్డున ద్రౌతున్న పడ్డ ప్రతి రైతు కుటుంబానికి 10 లక్షల పరిహారం ఇవ్వాలని, అన్ని పంటలకు ఆంక్షలు లేకుండా 500 రూపాయల బోనస్‌తో కొనుగోలు చేయాలని, యూరియా యాప్ రద్దుచేసి షాపుల్లో యూరియా అందించాలని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తికాని రై తులకు రుణ విముక్తి కల్పించాలని, కేసీఆర్ తెచ్చిన రైతు బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, ఎగ్గొట్టిన పెట్టుబడి సా యాన్ని బాకీ తో సహా తీర్చాలని రైతు సంగ్రామ సభలో తీర్మానించారు.

**రైతుల రక్తం తాగిన పార్టీ..**

కాంగ్రెస్ రైతుల రక్తం తాగిన పార్టీ అని, రైతులకు ఇచ్చిన 34 హామీల్లో ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ అనేది మోసాలకు, కుట్రలకు కేరాఫ్ అని.. ఆ విషయం తెలిసి కూడా నమ్మి రైతులు దారుణంగా మోసపోయారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కరెంట్ కంటే డేంజర్ అని చెప్పారు. ఎకరానికి 15వేలు ఎందు కు ఇవ్వట్లేదని, రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ జరగలేదని, అన్ని పంటలకు బోనస్ ఇచ్చి కొంటామన్నారు,కౌలు రైతుకు ఏడాదికి ఎకరానికి 14వేలు ఇస్తామన్నారు, రైతు కూలీలకు 12వేలు ఇస్తామన్నారు, అసైన్డ్ భూములకు పట్టాలిస్తామన్నారు, పంటల బీమా పథకం అమలు చేస్తామన్నారు, ఇందులో ఏ ఒక్కటి కూడా అమలుచేయకుండా రైతు డిక్లరేషన్ పేరుతో చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. 'రైతు డిక్లరేషన్ అమలుచేయని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఫొటోలను బస్టాండ్లలో.. రైల్వే స్టేషన్లలో అంటించాలి.

# ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి..

**శ్రీసిటీలో క్యారియర్ ఏసీల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి**

**రూ.1000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు.. 3000 మందికి ఉపాధి అవకాశాలు**

**సీఎం చంద్రబాబు తన గదిని 17డిగ్రీల వద్ద ఉంచుతారని లోకేశ్ సరదా వ్యాఖ్య**

**డేటా సెంటర్లను ఆకర్షించడమే కాదు, వాటి తయారీ వ్యవస్థనే నిర్మిస్తున్నామన్న లోకేశ్**

**డేటా సెంటర్ల రంగంలో ఏపీ అగ్రగామిగా నిలుస్తుందని ధీమా**




ఏపీని పారిశ్రామికంగా, సాంకేతికంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ప్రపంచ ప్రసిద్ధ ఎయిర్ కండిషనర్ల తయారీ సంస్థ 'క్యారియర్ గ్లోబల్' యూనిట్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం క్యారియర్ సంస్థ సుమారు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉపాధి, జీవనోపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... క్యారియర్ కేవలం ఒక కంపెనీ కాదని, ప్రపంచ శీతలీకరణ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మార్గదర్శి అని ప్రశంసించారు. తన జీవితంలో కొనుగోలు చేసిన మొట్టమొదటి ఏసీ కూడా క్యారియర్ బ్రాండ్‌దేనని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, సీఎం చంద్రబాబు నాయుడు తన గదిని ఎప్పుడూ 17 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లగా ఉంచుకోవడానికి ఇష్టపడతారని, ఇప్పుడు ఆ గదిలో కూడా క్యారియర్ ఏసీనే ఉందని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో సభలో నవ్వులు పూశాయి.

## డేటా సెంటర్ల తయారీ హబ్‌గా ఏపీ

అనంతరం మంత్రి లోకేశ్ రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై తన దార్శనికతను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం డేటా సెంటర్లను ఆకర్షించే రాష్ట్రంగా కాకుండా వాటికి అవసరమైన పూర్తి తయారీ పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించే హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "మేం కేవలం డేటా సెంటర్లను నిర్మించడం లేదు, వాటికి అవసరమైన పూర్తి వ్యవస్థను ఇక్కడే నిర్మిస్తున్నాం" అని ఆయన అన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తీవ్రమైన పోటీ నెలకొని ఉందని, ఈ రేసులో ఏపీ ముందు వరుసలో నిలుస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డేటా సెంటర్లకు అత్యాధునిక కూలింగ్ సిస్టమ్స్, అధిక సామర్థ్యం గల చిల్లర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటివి అత్యంత కీలకమని, వీటికి అవసరమైన బలమైన సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించామని వివరించారు.

# శబరిమల సెగ.. కేరళలో ఆ ఇద్దరు మంత్రుల ఓటమికి 'దేవస్వం' కారణమైందా?

ఇటీవల ముగిసిన ఎన్నికల్లో సీపీఐ(ఎం) సీనియర్ నేతలు, మంత్రులుగా పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. 2016-21 మధ్య లెఫ్ట్ ప్రభుత్వంలో దేవస్వం మంత్రిగా పనిచేసిన సురేంద్రన్, కాజకూటం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. అయితే, బీజేపీ సీనియర్ నేత వి. మురళీధరన్ చేతిలో ఆయన ఓడిపోయారు. అలాగే, 2021-26 మధ్య దేవస్వం శాఖను చూసిన వాసవన్, తన సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాటకం సురేశ్ చేతిలో పరాజయం చవిచూశారు.ఈ ఓటముల వెనుక ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక సమీకరణాలు ఉన్నప్పటికీ, శబరిమల అంశం ప్రచారంలో ప్రధానంగా నిలిచింది. ముఖ్యంగా 'శబరిమల బంగారు కుంభకోణం' ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు తమ ప్రచారాస్త్రంగా మార్చుకున్నాయి. ఈ ఇద్దరు మంత్రులనే కాకుండా మొత్తం లెఫ్ట్ ప్రభుత్వంపైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. ఆలయ వ్యవహారాల నిర్వహణలో ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో విపక్షాలు సఫలమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు.కేరళలో శబరిమల కేవలం ఒక పుణ్యక్షేత్రం కాదు, అదొక సున్నితమైన భావోద్వేగ, రాజకీయ అంశం. అయ్యప్ప ఆలయానికి సంబంధించిన ఏ చిన్న వివాదమైనా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ ఎన్నికల్లో ఆ నమ్మకాన్ని, సెంటిమెంట్‌ను విపక్షాలు బలంగా ఉపయోగించుకున్నాయి. దేవస్వం శాఖతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఇద్దరు మంత్రులు ఒకేసారి ఓడిపోవడం యాదృచ్ఛికమా? లేక శబరిమల వివాదాల ప్రభావమా? అనేదానికి స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయినా,

# తమిళ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్!

**మొదటి పేజీ తరువాయి**

ఈ సమయంలో ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. తమకు తగినంత సంఖ్యాబలం ఉందని డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు గవర్నర్‌కు సంకేతాలు కూడా పంపించినట్లు వార్తలు వస్తున్నాయి. చర్చలు జరిగాయని అన్నాడీఎంకే వర్గాలు ధృవీకరించాయని, కానీ ఫలితం ఏమిటనేది తెలియరాలేదని తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 59, అన్నాడీఎంకే 47 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే ఈ రెండు పార్టీలు కలిసినా (106 స్థానాలు) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన సంఖ్యా బలం ఉండదు. ఈ కూటమికి వీసీకే వంటి చిన్న పార్టీల మద్దతు అవసరం. అయితే అన్నాడీఎంకేతో తమకు ఎలాంటి పొత్తు ఉండబోదని డీఎంకే అధికార ప్రతినిధి ఎ.శరవణన్ తెలిపారు.

# విజయ్‌కు షాకిచ్చిన గవర్నర్.. ప్రభుత్వ ఏర్పాటుకు బ్రేక్

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మ్యాజిక్ ఫిగర్ 118. అయితే ప్రస్తుత సమీకరణాల ప్రకారం టీవీకే బలం 108 సీట్లు (విజయ్ రెండు చోట్లా గెలవడంతో ఒక సీటుకు రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాబట్టి నికరంగా 107). మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ బలం 5 సీట్లు. దీంతో మొత్తం బలం 112 అవుతుంది. ఈ క్రమంలో విజయ్ పార్టీకి మరో 6 మంది ఎమ్మెల్యేల అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టీవీకేకు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.విజయ్ గవర్నర్‌తో మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో పాటు మరికొన్ని చిన్న పార్టీలు తమకు మద్దతు ఇస్తున్నాయని, ప్రమాణస్వీకారం తర్వాత అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకుంటానని వివరించారు. అయితే, ముందే 118 మంది సభ్యుల సంతకాలతో కూడిన మద్దతు లేఖ ఉంటేనే ఆహ్వానిస్తామని గవర్నర్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.అన్నాడీఎంకే పార్టీకి ఉన్న 47 మంది ఎమ్మెల్యేలలో సీవీ షణ్ముగం నేతృత్వంలోని ఒక వర్గం (సుమారు 35 మంది) విజయ్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు, పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), సీపీఐ (2), సీపీఎం (2) వంటి పార్టీల మద్దతు కూడగట్టడంపై టీవీకే నేతలు చర్చలు జరుపుతున్నారు.ప్రస్తుతానికి ఈ 6 మంది ఎమ్మెల్యేల కొరత తీరితే తప్ప విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం లేదు. మే 9న ప్రమాణస్వీకారం చేయాలని టీవీకే భావిస్తున్న తరుణంలో, వచ్చే 24 గంటలు అత్యంత కీలకంగా మారనున్నాయి.

# పాపికొండల యాత్ర నిలిపివేత

తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు అధికారులు చేదువార్త చెప్పారు. గోదావరి నదిలో అత్యంత ఆదరణ పొందిన 'పాపికొండల విహారయాత్ర'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జలవనరుల శాఖ ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండటంతో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ యాత్రను రద్దు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, పర్యావరణం అనుకూలించిన తర్వాతే విహారయాత్రను పునరుద్ధరిస్తామని యంత్రాంగం వెల్లడించింది. యాత్ర పునఃప్రారంభానికి సంబంధించిన తదుపరి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని, అప్పటివరకు పర్యాటకులు అధికారులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నదీ ప్రవాహంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# సీవీడ్ ఆదాయంపై ఎకనమిక్ మోడల్ సిద్ధం చేయండి

**మొదటి పేజీ తరువాయి**

అమృతా విశ్వవిద్యాపీఠంతో కలిసి మహిళలకు సీవీడ్ కల్చర్ సాగుకు సంబంధించిన అంశాలపై ఓ నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. సీవీడ్ ద్వారా వచ్చే ఆదాయంపై ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని సుదీర్ఘమైన తీరప్రాంతంలో సముద్ర నాచు సాగు ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేలా వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి వచ్చేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.సీవీడ్ ద్వారా వివిధ ఉత్పత్తులు తయారు చేసేందుకు విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కూడా సంప్రదించాలన్నారు. మెరైన్ ఉత్పత్తిగా సంపద సృష్టికి సీవీడ్ ఓ కీలకమైన ప్రత్యామ్నాయం అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫార్మా సహా, న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల్లో ప్రధానమైన ముడిసరుకు గా ఈ సీవీడ్ అంతర్జాతీయ మార్కెట్ ను అందుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

# ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలి

**మొదటి పేజీ తరువాయి**

విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్నప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మే నెలలోనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో ఉన్నట్లుగా శాశ్వత నియంత్రణ అధికారిని నియమించాలని లేదా గుజరాత్ తరహాలో ప్రాథమిక, ఉన్నత విద్యలకు నిర్ణీత ఫీజుల పరిమితిని అమలు చేయాలని సూచించారు.
ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై స్పందిస్తూ... గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని కవిత కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతి రావు కమిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్ల ధోరణిని అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నాయని, దీనికి రాజకీయ నాయకులే మద్దతుగా నిలవడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వ్యవహారంపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న ఈ స్కూల్‌లో ఏకంగా 120 శాతం ఫీజు పెంచడం దారుణమని మండిపడ్డారు. స్కూల్ కమిటీలో ఉన్న ప్రభుత్వ పెద్దలు అక్కడి 30 ఎకరాల భూమిని కొట్టేసే కుట్ర చేస్తున్నారని, సత్య నాదెళ్ల వంటి ప్రముఖులు ఇచ్చే విరాళాలకు లెక్కలు లేవని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని కవిత స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం


**ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి**

రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని, కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దిష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమో వారికి చెప్పాలని స్పష్టం చేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న

## రాజ్యసభ ఎంపీ వేం నరేంధర్ రెడ్డి.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







**యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:**

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయంలో రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యుల తో కలసి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిదర్శనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మె ల్యే బీర్లఅయిలయ్య నరేంధర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వ హించి స్వామి వారిఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమఆయనకు సంప్ర దాయాల ప్రకారం స్వాగతం పలికి తీర్థ ప్రసా దాలు అందజేశారు. అనంతరం ఆలయవిశేషాలు, అభి వృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరాలు తెలియజేశారు. వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల సుభిక్షం, శాంతి, అభి వృద్ధి కోసంస్వామి వారి ఆశీస్సు లు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో

## ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ వాల్ రైటింగ్ చేపట్టారు

**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 6**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా తెలంగాణకు విచ్చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, మే 10'వ తేదీ ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు సికింద్రబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ కూకట్‌పల్లి డివిజన్ లో వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ వాల్ రైటింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా గోడపై పార్టీ గుర్తు చిత్రీకరించి (వాల్ రైటింగ్ చేసి) ప్రజలను సభకు ఆహ నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణకు మరింత అభివృద్ధి దిశగా కొత్త ప్రాజెక్టులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం తెలంగాణ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు హర్షణ పల్లి సూర్యారావు, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ దేశబత్తుల సుధా రవి, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు సురేందర్ రెడ్డి, కర్క డాకయ్య, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య యాదవ్, శివరంజని, మల్లేష్, రూప, బిజెపి కార్యకర్తలు, టీం వి.ఆర్.ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సభ విజయవంతం చేయాలని పిలుపు

# మహేశ్వరంలో బీజేపీ సన్నాహక సమావేశం

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే6 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**



ఈనెల 10వ తేదీన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాని మోదీ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, భారీగా ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు . కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చా నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

-చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని

-మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీ కృష్ణ



**తెహల్కా, గంగాపురి (మంథని):**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంథని లోని ఆర్ఆర్ గార్డెన్‌లో బుధవారం నియోజకవర్గ స్థాయి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మలహర్రావు, పలిమెల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు ఇచ్చి ప్రభుత్వ సేవలు ఇంకా వేగంగా అందేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల దగ్గరకు చేరాలంటే అధికారులు కట్టుదిట్టంగా పని చేయాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా ఈ కార్యక్రమాలునిర్వహిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మహిళల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రత, పిల్లల పోషణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని వివరించారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తడిసిన ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు స్పష్టంగా సూచించారు. ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ హోదా ఇవ్వకపోతే మోదీకి

## తెలంగాణలో ప్రవేశం లేదు -- పాండురంగారెడ్డి



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే6 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.2014 ఎన్నికల ప్రచారంలో మహబూబ్‌నగర్ సభలో నరేంద్ర మోదీ ఇచ్చిన హామీని 12 ఏళ్లుగా అమలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్డీయే ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని చెప్పినా, ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి బీజేపీ అభ్యర్థిని గెలిపించినప్పటికీ, ప్రాజెక్టుపై కేంద్రం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణ రైతాంగం నీటి సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ నిర్లక్ష్యం వారిపై అన్యాయమని అన్నారు. ఈ నెల 10న వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన కోసం రాష్ట్రానికి రానున్న ప్రధాని మోదీ, ముందుగా పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆ ప్రకటన చేసిన తర్వాతే ఆయన తెలంగాణలో అడుగుపెట్టాలని స్పష్టం చేశారు.నీటి పారుదల సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ సమాజం సహించదని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పోరాటం కొనసాగుతుందని పాండురంగారెడ్డి హెచ్చరించారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న జి ల్లా ప్రజా పరిషద్ మాజీ అధ్యక్షు లు ఎలిమినేటి సందీప్ రెడ్డి



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:
కేదార ఆరాధ్య కన్వెన్షన్లో రామిడి జంగా రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిం చిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషద్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్, కల్లూరి రామచంద్ర రెడ్డి, బాల నర్సింహ, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకా ష్ రెడ్డిని సన్మానించిన ఎస్ ఎస్ ఏఫౌం డేషన్ చైర్మన్ శెనిగల సాయి.



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:
ఎస్ ఎస్ ఏ ఫౌండేషన్ చైర్మన్ సాయి సీనియర్ జర్నలిస్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ కె.చెంద్రప్ర కాష్ రెడ్డి పదవి భాద్యతలు స్వీకరించిన సందర్బంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికులుకు తన వంతు సహాయం చేస్తా అని హమి ఇ చ్చారు మరియు భువనగిరి పట్ట ణ అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమం ఫౌండేషన్ సభ్య లు తదితరులు పాల్గున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వ దించిన మున్సిపల్ చైర్మన్ తంగ ళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:
హైదరాబాదు నాగారంలో జరిగిన 25వ వార్డ్ కౌన్సిలర్ బెండలాల్ రాజ్ బెండస్వరూపల కుమారుడు సిద్ధార్ధ వివాహం సందర్భంగా పట్ట ణ మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భువనగిరి పట్ట ణ కౌన్సిలర్లు , మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న సీతా దయాకర్ రెడ్డి


తేహెల్క న్యూస్:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్మన్ కొత్తపేట సీతా దయాకర్ రెడ్డి దర్శించుకున్నారు. వారు బుధవారం ఉదయం ఏడుపాయలకు చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మన దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చలు నిర్వహించారు. వీరికి ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఆమె వెంట బోర్డు సభ్యులు వందన గౌడ్, చందన, పచస్ కుమార్, బండి అపర్ణ, ప్రేమ్ లత, అగర్వాల్, మరియు దేవస్థాన సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్ర వేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:
మండలం మాసాయిపేట, కంటం గూడెం, పెద్ద కందుకూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్ర మాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. మాసాయిపేట గ్రామానికి చెందిన కళ్లెం బాలమణి, కంటంగూడెం గ్రామానికి చెందిన కవిత బాలకిషన్, పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన వట్టిపల్లి భరత్, రుద్ర నిర్మల వెంకటేష్ లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారికి పట్టు బట్టలు అందజేసి, యాట పొట్టేలు బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బీర్ల అయిలయ్య మాట్లా డుతూ.. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అ నేక మంది నిరాశ్రయులకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించబడుతోందని అన్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కలగాలని ప్రభుత్వం కృషి చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలాచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలజీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా సమాజం లో ఆర్థిక, సామాజిక స్థిరత్వాన్ని పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకా లను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, పార్టీ నాయ కులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఐక్యతని పెంపొందిస్తాయి

**-శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న**
**-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.**

ఎల్.బి.నగర్, మే 06, తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

మాన్సురాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్తి భావంతో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్‌నగర్ డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్



గౌడ్, భాస్కర్ సాగర్ దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

**-డ్రైన్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన**
**-తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్.**

ఎల్బీనగర్, నాగోల్, మే 06, తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నాగోల్ డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీ నుండి వెంకటరమణ కాలనీ వరకు కొనసాగుతున్న స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ (ఎస్ డబ్ల్యూ డి) నిర్మాణ పనులను నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలంలో కాలనీల్లో నీటి నిల్వ సమస్యలను పూర్తిగా నివారించేందుకు ఈ డ్రైన్ పనులు అత్యంత కీలకమని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు నిర్వహించాలని సూచించారు. అలాగే స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి సూచనలు స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. నాగోల్ డివిజన్ అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోపం లేకుండా ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు



# పారదర్శకంగా బదిలీలు చేపట్టాలి

-ఉద్యోగుల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత
-బదిలీల ప్రక్రియ ఆదర్శంగా నిలిచేలా చేపట్టాలి
-అధికారులను ఆదేశించిన
-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



తెహల్కా, హైద్రాబాద్:
ఉద్యోగుల సౌలభ్యం, సమానత్వం, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియను ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఉద్యోగుల బదిలీల ప్రక్రియను సంక్షేమ శాఖ పరిధిలో పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా అమలు చేయాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో టీజీఎస్డబ్ల్యూ ఆర్ఈఐఎస్, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్, ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, దివ్యాంగుల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దూర ప్రాంతాల్లో దీర్ఘకాలం చాలా సేవలందించిన ఉద్యోగులకు వారు కోరుకున్న ప్రాంతాల్లో పోస్టింగులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు, దంపతులు ఒకే చోట పనిచేసే "స్పౌస్ కేసులు" వంటి అంశాలను సానుకూలంగా పరిగణించాలని తెలిపారు. దుర్భర పరిస్థితుల్లో విధులు నిర్వహించిన వారికి మానవీయ దృక్పథంతో న్యాయం చేయాలని పేర్కొన్నారు.బదిలీలకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి వాటిని ఉద్యోగులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి దశలో డిజిటల్ పద్ధతులను వినియోగించి మానవ జోక్యం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వేగంగా స్పందించాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడి, ఇతర వ్యక్తిగత ప్రభావాలు లేకుండా నిష్పాక్షికంగా ప్రక్రియ కొనసాగించాలని మంత్రి స్పష్టం చేశారు. గురుకుల సంస్థల్లో బోధన నాణ్యత దెబ్బతినకుండా అవసరమైన సిబ్బంది సమతుల్యతను కాపాడాలని చెప్పారు. మహిళా ఉద్యోగులు, దివ్యాంగులు, సీనియర్ ఉద్యోగులకు ప్రత్యేక సౌలభ్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో అమలు చేసిన 370 జీవో కారణంగా ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 190 జీవో జారీ చేసినప్పటికీ అమలులో సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ...జీవో 190 జీవో అమలు సాధ్యాసాధ్యాలను సమగ్రంగా పరిశీలించి అమలు చేసేలా కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు అన్యాయం జరగకుండా సమతుల్య నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉద్యోగులు సంతృప్తిగా, మనశ్శాంతితో పనిచేసే వాతావరణం కల్పించడం ద్వారా బోధనలో నాణ్యత మరింత మెరుగవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. సంక్షేమ శాఖలో బదిలీల ప్రక్రియను ఆదర్శంగా నిలిచే విధంగా నిర్వహించాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి (ఎఫ్ఏసీ) సంతోష్, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి శారద, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ అధికారులు అదనపు కార్యదర్శి ఎన్.రాజేందర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి నట రాజ్. వెంకన్న, లింగారెడ్డి , రాజు బాబు , వేణు గోపాల్ ,దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ, ఎస్సీడీడీ ఇంచార్జి సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు సాధించాలి

-ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వెంటనే షేడ్స్ ఏర్పాటు చేయాలి
-కమిషనర్ శ్రీ బి. శరత్ చంద్ర



తెహల్కా, మే 6,
నల్గొండ:నగరంలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు సాధించడానికి కృషి చేయాలని కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కార్పొరేషన్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్–2026, సిటిజన్ ఫీడ్‌బ్యాక్, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం,అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అధిక సంఖ్యలో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ నమోదు అయ్యేలా మెప్మా సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఫీడ్‌బ్యాక్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, క్యూఆర్ కోడ్ మొబైల్ యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిసరాలను శానిటేషన్ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని, ఇంజినీరింగ్ శాఖ ద్వారా కనీస మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో నగరంలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా నగరంలోని ప్రధాన ట్రాఫిక్ సిగ్నల్స్, జంక్షన్ల వద్ద ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా షేడ్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. రాములు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జె.కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. అశోక్, అసిస్టెంట్ ఇంజినీర్ అసీమ్ బాబా, రెవెన్యూ ఆఫీసర్ జి. శివరామ్ రెడ్డి, వార్డు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



తెహల్కా, మే 6,నల్గొండ:
రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.జిల్లాలో బారి వాహనాలు (లారీలు) కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం, డ్రైవర్లతో బుధవారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యపు డ్రైవింగ్, అధిక వేగం,అలసటతో వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లనే జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా బారి వాహనాల ప్రమాదాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, అందువల్ల డ్రైవర్లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ప్రతి డ్రైవర్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు.అంటే మనం సురక్షితంగా డ్రైవ్ చేయడమే కాకుండా ఇతర వాహనదారుల పొరపాట్లను ముందుగానే అంచనా వేసి ప్రమాదాలను నివారించే విధంగా అప్రమత్తంగా వాహనం నడపడం ఇది ముఖ్యంగా లారీలు వంటి బారి వాహనాలు నడిపే డ్రైవర్లకు అత్యంత అవసరమని చెప్పారు.ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరిస్తూ లైన్ డిసిప్లిన్ పాటిస్తూ,నిర్దేశిత వేగ పరిమితి పాటించాలని అన్నారు.వాహనాలు ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని అన్నారు.అలాగే మెకానికల్ సమస్య,ఏ ఇతర సమస్యలు వచ్చి వాహనం రోడ్డుపై నిలిపివేయాల్సివచ్చినప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ కోన్స్, రిఫ్లెక్టర్ స్టిక్కర్లు, ఇండికేటర్లు ఉపయోగించి ఇతర వాహనదారులకు హెచ్చరిక ఇవ్వాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో జాతీయ రహదారి టోల్ ఫ్రీ నంబర్ 1033 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.డ్రైవర్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలని,ప్రయాణానికి ముందు వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయాలి (బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు) వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలపకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు.ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ప్రమాదాలు నియంత్రణకు బారి వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.ఈ సమయాలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్ అధిక వేగం అనధికారిక పార్కింగ్ ఇలాంటి కేసుల్లో లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం కింద ప్రోత్సాహక నగదు అందజేయబడుతుందని తెలిపారు.మొదటిసారి రూ. 25,000,రెండోసారి 50,000,మూడోసారి 1,00,000 ప్రోత్సాహకం అందుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య,డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య,టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్షులు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ పాషా,సెక్రటరీ రవీందర్ రావు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

బంగారం ధరలు
manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,52,130 | 10gms |
| 22 kt | ₹ | 1,39,450 | 10gms |
| SILVER | ₹ | 2,70,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి..

- సోమయ్య కేసుతో మాకు సంబంధం లేదు..:
-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ

తెహల్కా, హైదరాబాద్:మే 6
జర్నలిస్టుల విధుల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అక్రిడిటేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) యాక్టింగ్ ప్రెసిడెంట్ పి.రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో కూడా త్వరగా జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు నిర్వహించి అక్రిడిటేషన్ కార్డులు జారీచేయాలని సూచించారు. గత రెండున్నర సంవత్సరాలుగా కొత్త అక్రిడిటేషన్ కార్డుల్లేక జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అయితే రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల నిర్ణయాలను ఆపాలంటూ టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో మామిడి సోమయ్య హైకోర్టులో వేసిన కేసుతో మాకు సంబంధం లేదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆయన చర్యలను పాత్రికేయ సమాజం గమనించాలని సూచించారు. వ్యక్తిగత స్వార్థం కోసం ఆశేష జర్నలిస్టుల భవిష్యత్తు ఫణంగా పెడుతున్న నేపథ్యంలోనే టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష పదవి నుంచి మామిడి సోమయ్యను రాష్ట్ర కమిటీ బహిష్కరించినట్టు వివరించారు. సంఘం వార్షిక నివేదికల ప్రకారం యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపునయ్య నేతృత్వంలో నడుస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే ఓరిజినల్ సంఘంగా కార్మిక శాఖ గుర్తించిందని తెలియజేశారు. సంఘం నుంచి బహిష్కరణకు గురైన మామిడి సోమయ్య ఆయా కోర్టుల్లో వేసే కేసులు, పత్రికా ప్రకటనలు, నిర్వహించే సమావేశాలతో టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

తెహల్కా, మే 6 నాగార్జునసాగర్ టౌన్ :
నందికొండ మున్సిపాలిటీ లో రోటరీ క్లబ్ ఆఫ్ విజయపురి నాగార్జునసాగర్ (వియన్ఎస్) వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మరియు కంటి శాల్లాల ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలిపారు.మే 23 శనివారం సమతా ప్రసాద్ గారి నిలయం పైలాన్ కాలనీలో డాక్టర్ గారిచే ఉచిత సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, మే 24 ఆదివారం విజయపురి సౌత్ (రైట్ బ్యాంక్ ) రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నందు ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ కొరకు చెకప్ మరియు ఎంపిక పరీక్షలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని మేము నిర్వహిస్తున్న ఈ బృహత్తర సేవా కార్యక్రమానికి మీ సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమాని విజయవంతం చేయాలని రోటరీ క్లబ్ (వియన్ఎస్) అధ్యక్షులు తెలిపారు.



# మే నెలలోనే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి లేదంటే పోరాటమే!

- సోమాజిగూడ ప్రెస్ క్లబ్?లో నాణ్యమైన విద్య ఫీజుల నియంత్రణపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత
- గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా తక్షణమే జీవో ఇవ్వాలని డిమాండ్
- హైదరాబాద్ ప్రభుత్వ స్కూల్ స్థలంలో ఉన్న పబ్లిక్ స్కూల్ భూములు కొట్టేసే కుట్ర

తెహల్కా, మే 6

విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు దండుకుంటున్నారని, ఫీజులు నియంత్రించకపోతే కార్పొరేట్ స్కూళ్ల దందాపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఇవాళ పేరంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్?లో నాణ్యమైన విద్య ఫీజుల నియంత్రణపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రి కావడం మన ఖర్మ అని, 50 శాతం నుంచి 120 శాతం స్కూల్ ఫీజులు పెంచినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**మే నెలలోనే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్**

మే నెలలోనే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని కవిత డిమాండ్ చేశారు. సమానత్వం, స్వేచ్ఛ, మాన విలువలు వర్ధిలాలంటే విద్య ద్వారానే సాధ్యమని ప్రపంచం గుర్తించిందని పిల్లల చదువు బాధ్యత తల్లిదండ్రులది మాత్రమేనా? ప్రభుత్వ బాధ్యత కూడా అన్నారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలి. కానీ ప్రజలు ఏమైతే మాకేంటీ, ఫీజులు ఎంత పెంచిన నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదన్నారు. ఫీజులు కట్టలేక పంజాబ్?లో విద్యార్థులు పార్ట్ టైమ్ మద్యం అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాజకీయ నాయకులకే విద్యాసంస్థలు ఉండటమనేది కరెక్టా అనేది మనం ఆలోచించాలన్నారు. ఫీజుల దోపిడీకి మనకు ఇప్పుడే పరిష్కారం కావలని, చాలా మంది తల్లితండ్రులు ఇప్పటికే ఫీజుల విషయంలో భయంతో ఉన్నారన్నారు. తమిళనాడు తరహాలో మన వద్ద కూడా ఫీజు నియంత్రణ కోసం పర్మినెంట్ అథారిటీ ఉండాలని లేదంటే గుజరాత్ లో మాదిరిగా ప్రాథమిక విద్యకు 15 వేలు, ఉన్నత విద్యకు 25 వేలకు మించి ఫీజు ఉండొ దున్నారు.ఇందులో ఏ మోడల్ ను అయిన స్టడీ చేసి ప్రభుత్వం వాటిని అమలు చేయాలన్నారు.

**గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా తక్షణమే జీవో ఇవ్వాలని డిమాండ్**

తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతి రావు కమిషన్ వేసిందని ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్ట్ కూడా ఇచ్చిందన్నారు కానీ ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోమంటే కుదరదన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేట్ స్కూళ్లలోనే చదువుతు న్నారని పిల్లలు బాగా చదువుకోవాలన్న తల్లితండ్రుల బలహీనతను వ్యాపార ధోరణిగా మార్చేశారన్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలిని ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు సంబంధించిన జీవో ను తక్షణమే ఇవ్వాలన్నారు. ఇప్పుడు జీవో ఇస్తేనే లక్షలాది మంత్రి తల్లితండ్రులకు ఉపశమనం లభిస్తుందని గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా తక్షణమే జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు.



హైదరాబాద్ ప్రభుత్వ స్కూల్ స్థలంలో ఉన్న పబ్లిక్ స్కూల్ భూములు కొట్టేసే కుట్ర

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అనేది ప్రభుత్వ స్థలంలో ఉన్న స్కూల్ గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏకంగా 120 శాతం ఫీజు పెంచేశారని ప్రభుత్వానికి చెందిన స్కూల్లోనే 120 శాతం ఫీజు పెంచటమంటే ఏంటీ దౌర్భాగ్యం అని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్ లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా? అని నిలదీశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 30 ఎకరాల భూమిని కొట్టేసే కుట్ర చేస్తున్నారని అక్కడి కమిటీలో ముఖ్యమంత్రి బంధువులు, ప్రభుత్వ పెద్దలు ఉన్నారని ఆరోపించారు. అదే స్కూల్లో 14 ఏళ్లుగా ఒక పోస్ట్ లో మహిళ ఉన్నారు. ఆమె బోర్డులోకి వచ్చిన వారికి అవినీతి ఎలా చేయాలో నేర్పిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్కూల్?లో చదివి గొప్ప వాళ్లు అయిన వాళ్లు డొనేషన్లు ఇస్తున్నారని ఇటీవలే ఆ స్కూల్ పూర్వ విద్యార్థి సత్య నాదెళ్ల పెద్ద ఎత్తున విరాళం ఇచ్చారు. వాటన్నింటికీ అసలు ఎలాంటి లెక్క లేదని ఆరోపించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వ్యవహారంలో కచ్చితంగా ముఖ్యమంత్రి రివ్యూ చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఒక స్టాండ్ తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 120 శాతం ఫీజు పెరిగితే నారాయణ, చైతన్య లాంటి స్కూళ్లలో ఎంత పెంచుతారన్నారు. ఫీజుల దోపిడీకి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటి కావాలి.

**ఫీజు రీయింబర్స్ మెంట్?ను బొంద పెట్టే విధంగా ఎంఎస్ -7 అనే జీవోను తెచ్చారు**

ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో కూడా ఈ ప్రభుత్వం కుట్ర చేస్తోందని దాదాపు 11 వేల కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి. దీంతో కాలేజ్ లు మూతపడే పరిస్థితి వచ్చిందన్నా రు. ఫీజు రీయింబర్స్ మెంట్ ను బొంద పెట్టే విధంగా ఎంఎస్ -7 అనే జీవోను తెచ్చారని పిల్లల తల్లిదండ్రుల అకౌంట్ కు డబ్బులు వేస్తామంటున్నారు. ఒకవేళ ఫీజులు చెల్లించకుంటే తల్లితండ్రులు పోరాటం చేసే పరిస్థితి ఉండదన్నారు. రైతు భరోసా విషయంలో కూడా ఇదే జరుగుతోందని రైతు భరోసా వేయకపోతే రైతులు బయటకు వచ్చి పోరాటం చేసే పరిస్థితి లేదన్నారు. ఈ జీవో కొట్టివేసే వరకు అన్ని పార్టీలు పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఉచిత విద్య, వైద్యం విషయంలో నేను మాట తప్పను. నేను ఆడపిల్లను. అబ్దమాడను. ఇన్నాళ్లు అయ్యల పాలనలో మోసం జరిగింది. కానీ నేను అమ్మలా ఆలోచించే వ్యక్తిని. కచ్చితంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానన్నారు ఫ్రీ వైద్యం, విద్య ఇవ్వకపోతే అమరుల స్థూపం స్తంభానికి కట్టేసి కొట్టాలన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





తెహల్కా, మే 6

జిల్లాలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఖానాపురం హవేలీ ఊర చెరువు నుంచి ధంసలాపురం వరకు నిర్మిస్తున్న ట్రంక్ మెయిన్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధంసలాపురం వద్ద ఎస్‌టీపీ (ఎస్ టిపి) ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని సమీప చెరువులకు విడుదల చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ట్రంక్ మెయిన్‌కు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన చిన్నపాటి పనులను వచ్చే రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసి ఉపయోగానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ పనులు తనిఖీ సందర్భంగా పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, డివైఎస్‌ఓ సునీల్ రెడ్డి, క్రీడా కోచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీకృష్ణ.



తెహల్కా, మే 6:

మంథని పట్టణం లోని గంగాపురి ఆర్ఆర్ గార్డెన్ లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంథని ఆర్ఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి కార్యక్రమం జోరుగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మలహర్రావు, పలిమెల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు చేతుల మీదుగా అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు ఇచ్చి ప్రభుత్వ సేవలు ఇంకా వేగంగా అందేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి, ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల దగ్గరకు చేరాలంటే అధికారులు కట్టుదిట్టంగా పని చేయాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మహిళల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రత, పిల్లల పోషణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని వివరించారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తడిసిన ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు స్పష్టంగా సూచించారు. ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు సమయానికి సేవలు అందేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సాదా బైనామా పెండెన్సీని మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా క్లియర్ చేయాలి..
- భూ భారతీ, మీ సేవా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి..
- ప్రతి మండలంలో లభ్యమయ్యే ప్రభుత్వ భూములపై సమగ్ర నివేదిక సమర్పించాలి..
- భూ భారతీ స్లాట్లలో ఆలస్యం సహించబోం, సమయానికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి..
- మార్గదర్శకాల ప్రకారం అన్ని దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలి..
- ప్రజావాణి వినతులను 15 రోజుల్లో పరిష్కరించాలి..
- రెవెన్యూ శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..

తెహల్కా, మే 6



రెవెన్యూ శాఖలో పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు సమయానికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మీ సేవా, భూ భారతీ, సాదా బైనామా, ప్రభుత్వ భూములు, పెండింగ్ సర్వేలు, ఇసుక, ఎస్ఐఆర్ వంటి అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సాదా బైనామా అంశంపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్,ఎన్ని నోటీసులు జారీ చేశారు, ఎన్ని ఫీల్డ్ ఎన్క్వైరీలు నిర్వహించారు, ఎన్ని అర్హులను గుర్తించారు, ఎన్ని దరఖాస్తులను ఆర్డీవోకు పంపించారో నివేదికలో స్పష్టంగా చూపించాలని ఆదేశించారు. జిల్లాలో సాదా బైనామాకి సంబంధించి తహసీల్దార్లు మార్గదర్శకాల ప్రకారం అన్ని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సాదా బైనామా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 2014 జూన్ 2కు ముందు జరిగిన లావాదేవీలకే ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తుదారులు భూమి స్వాధీనంలో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ భూమి ఒక్క అంగుళం కూడా రెగ్యులరైజ్ చేయరాదని,సరైన ఆధారాలు లేకుండా భూమి యాజ మాన్యం మారకూడదని హెచ్చరించారు. ఆమోదిం చిన దరఖాస్తులకు పంచనామా తప్పనిసరి కాగా, తిరస్కరణలకు కారణాలు, ఎన్క్వైరీ నివేదిక సరిపోతుం దని తెలిపారు. భూమి స్థితిగతులపై పొరుగు పట్టాదారుల అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. భూ భారతీ పెండింగ్ స్లాట్లపై సమీక్షిస్తూ, రిజిస్ట్రేషన్ జరగని ప్రతి స్లాట్‌కు కారణాలు నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేయని వారి స్లాట్లు రద్దు అవుతా యని ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. భూ భారతీ క్లియరెన్స్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తూ, ప్రతిరోజు 3 మండలాల నుండి క్లియర్ చేసిన ఫైళ్లను జిల్లా స్థాయికి తుది ఆమోదం కోసం పంపించాలని తెలిపారు. జిల్లా స్థాయి ఆపరేటర్ మండల అధికారులతో సమన్వయం చేస్తూ, పంపిన ప్రతి ఫైల్‌కు భౌతిక ప్రతులు తప్పనిసరిగా జిల్లా కార్యాలయానికి చేరేలా చూడాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో పెండింగ్ దరఖాస్తులపై మాట్లాడు తూ, అసైన్‌మెంట్ భూములను మినహాయించి, మిగతా దరఖాస్తులను మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా దరఖాస్తులను తహసీల్దార్లు సమయానికి క్లియర్ చేయాలని, పౌర సేవలకు సంబంధించిన దరఖాస్తు ల్లో పెండెన్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. తదుపరి సమీక్ష నాటికి ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో లభ్యమయ్యే ప్రభుత్వ భూముల వివరాలు, విస్తీర్ణం, అభివృద్ధి కార్యక్రమాల కు అనుకూలత పై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భూములను 5, 10, 20 ఎకరాల విభాగాలుగా వర్గీకరించి, రహదారి సౌకర్యం ఉన్నవి, లేనివి అని స్పష్టంగా చూపించాలని సూచించారు. నేలకొండపల్లి మండలంలో ఇప్పటికే స్వయం సహాయక సంఘానికి పెట్రోల్ బంక్ కోసం భూమి కేటాయించిన నేపథ్యంలో, రైస్ మిల్ ఏర్పాటు కోసం మరో 5 ఎకరాల భూమి లభ్యత పై పరిశీలించి నివేదిక ఇవ్వాలనిఅధికారులకు ఆదేశించారు. 2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో మార్గ దర్శకాల ప్రకారం ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ నిర్వహిం చాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎస్.ఐ. ఆర్. మ్యాపింగ్ తక్కువగా ఉన్న చోట్ల బూత్ స్థాయి అధికారుల పనితీరును నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకే ఓటరు రెండు చోట్ల నమోదు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని, ఒక్క చోట మాత్రమే నమోదు ఉండేలా చూడాలని మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.అభివృద్ధి పనులు, ముఖ్యం గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎలాంటి ఇసుక సమస్యలు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. 'మన ఇసుక వాహనం' విధానం ప్రకారం ఎవరైనా సాండ్ బజార్ ద్వారా ఇసుకకు దరఖాస్తు చేసు కోవచ్చని తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులను పరిశీలించి టోకెన్ జారీ చేస్తారని, విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశిం చారు. సాండ్ బజార్‌లో లభించే ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉన్నందున ప్రజలు పొందాల ని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని గ్రీవెన్స్ విభాగానికి పంపించి, అక్కడి నుంచి సంబంధిత అధికారులకు పంపాలని తెలిపారు ప్రతి వినతిని ప్రజావాణి ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయడంతో పాటు, తీసుకున్న చర్యల నివేదికను కూడా నమోదు చేయాలని సూచించారు. ఏ వినతీ 15 రోజులకు మించి పెండింగ్‌లో ఉండ కూడదని, 15 రోజులు దాటిన వినతుల వివరాలను కలెక్టర్‌కు నివేదించాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు తమకు వచ్చిన ప్రతి వినతిని 15 రోజు ల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెం డెంట్లు,ఆర్ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెహెల్కా



# బిజినెస్

## యూఎస్‌లో 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సిద్ధమైన భారతీయ కంపెనీలు



తెహల్కా, మే 6

అమెరికాలో భారీ పెట్టుబడులకు భారతీయ కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ బుధవారం తెలిపారు. టెక్నాలజీ, ఫార్మా, తయారీ రంగాల్లో పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు వచ్చాయని అన్నారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య బంధం మరింత బలపడుతోందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలో రికార్డు స్థాయిలో పెట్టుబడులు అమెరికాలోకి తిరిగి వస్తున్నాయని అన్నారు. ఇటీవలి సెలక్ట్ యూఎస్ఏ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో 12 భారతీయ సంస్థలు యూఎస్‌లో 1.1 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు ఇచ్చాయి. ఈ భాగస్వామ్యాలతో అమెరికాలో అసలైన ఉద్యోగాల సృష్టి జరుగుతోందని సెర్గియో గోర్ అన్నారు. సప్లై చైన్స్ మరింత బలోపేతం అవుతాయని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు కలిసి పని చేస్తే గెలుపు అందరినీ వరిస్తుందనే విషయం మరోసారి రుజువైందని ఆయన వ్యాఖ్యానించారు. మే 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకూ అమెరికా వాణిజ్య శాఖ ఏర్పాటు చేసిన ఈ శిఖరాగ్ర సమావేశంలో పలు కంపెనీలు యూఎస్‌లోని ఎయిరోస్పేస్, డిఫెన్స్, ఇంధనం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఈ సమావేశాలపై అమెరికా వాణిజ్య శాఖ (అంతర్జాతీయ వాణిజ్యం) అండర్ సెక్రటరీ విలియమ్ కిమ్మిట్ కూడా స్పందించారు. ఈ శిఖరాగ్ర సమావేశాల్లో భారతీయ ప్రైవేటు సంస్థలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పాల్గొన్నాయని అన్నారు. ఇక రాయబారి సెర్గియో గత నెలలో భారత్‌లోని బోర్డ్ ఆఫ్ అమెరికా చాంబర్ ఆఫ్ కామర్స్‌తో కూడా సమావేశమయ్యారు. ఇరు దేశాల వాణిజ్య బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని 2030 కల్లా 500 బిలియన్ డాలర్లకు చేర్చడమే తమ లక్ష్యమని అన్నారు.

## హర్మ్యూజ్ మీదుగా వెళ్తూ అదృశ్యమైన అమెరికా 'ఫ్లైయింగ్ గ్యాస్ స్టేషన్' విమానం

తెహల్కా, మే 6



గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. అమెరికా వైమానిక దళానికి చెందిన కేసీ-135 స్ట్రాటోట్యాంకర్ విమానం అత్యవసర పరిస్థితిని సూచించే సిగ్నల్ పంపిన కాసేపటికే రాడార్ నుంచి అదృశ్యమైంది. హర్మ్యూజ్ జలసంధి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఉద్రిక్తతకు దారితీస్తోంది. ఫ్లైట్ ట్రాకింగ్ వ్యవస్థల సమాచారం ప్రకారం ఈ విమానం గల్ఫ్ గగనతలంపై ఇంధనం నింపే కార్యకలాపాల్లో ఉండగా, ప్రమాదాన్ని సూచించే 7700 స్క్వాక్ కోడ్‌ను ప్రసారం చేసింది. అనంతరం తన మార్గాన్ని మార్చుకుని ఖతార్‌లోని సైనిక స్థావరం వైపు పయనిస్తున్నట్లు కనిపించింది. అయితే, ఎమర్జెన్సీ కోడ్ పంపిన గంట తర్వాత దాని ట్రాన్స్‌పాండర్ సిగ్నల్ పూర్తిగా నిలిచిపోయిందని 'గల్ఫ్ న్యూస్' కథనం వెల్లడించింది. గాలిలో ఇతర విమానాలకు ఇంధనం నింపే సామర్థ్యం ఉన్నందున ఈ విమానాన్ని 'ఫ్లయింగ్ గ్యాస్ స్టేషన్' అని పిలుస్తారు. సాధారణంగా యాంత్రిక లోపాలు, విమానంలో మంటలు, లేదా బాహ్య ముప్పు వంటి సందర్భాల్లో 7700 కోడ్‌ను ఉపయోగిస్తారు. పశ్చిమాసియాలో ఘర్షణల తర్వాత అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ ఘటన జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. సిగ్నల్ కోల్పోయినంత మాత్రాన విమానం కూలిపోయిందని నిర్ధారించలేనప్పటికీ, ఎమర్జెన్సీ సిగ్నల్ తర్వాత అదృశ్యం కావడం తీవ్రమైన ఘటన జరిగి ఉండవచ్చనే అనుమానాలను బలపరుస్తోంది. ఈ ప్రాంతంలో ఇప్పటివరకు ఎలాంటి శిథిలాలు లభించలేదు. సహాయక చర్యల పై కూడా ఎటువంటి సమాచారం లేదు. గతంలో ఇరాన్ పలు అమెరికా విమానాలను కూల్చివేసినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈ ఘటనపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

## పసిడి ధరల్లో మరింత పారదర్శకత

తెహల్కా, మే 6




దేశంలో పసిడి ధరల నిర్ధారణను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు బంగారం మార్కెట్‌ను సంఘటితంగా మార్చేందుకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) సోమవారం ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ (ఈజీఆర్)ను ప్రవేశపెట్టింది. సెబీ నియంత్రిత, భద్రమైన, సాంకేతికంగా ఆధునిక ప్లాట్‌ఫామ్ ద్వారా జరిగే ఈ విలువైన లోహం క్రయ, విక్రయాలు సంప్రదాయ బులియన్ మార్కెట్, ఫైనాన్షియల్ మార్కెట్ మధ్య అంతరాన్ని పూడ్చగలవని ఎన్ఎసఈ పేర్కొంది. భౌతిక బంగారంపై యాజమాన్య హక్కును కల్పించే డీమెటీరియలైజ్డ్ సెక్యూరిటీయే ఈజీఆర్. మీరు కొనుగోలు చేసే ఈజీఆర్ యూనిట్లను డీమ్యాట్ ఖాతాలో ఎలక్ట్రానిక్ రూపంలో కలిగి ఉండవచ్చు. అలాగే, మీరు కొనుగోలు చేసిన ఈజీఆర్ యూనిట్లకు సమానమైన బంగారాన్ని సెబీ అధీకృత లాకర్లలో భద్రంగా నిల్వ చేస్తారు. ఎన్ఎ సఈ ద్వారా ఈ యూనిట్ల క్రయ, విక్రయాలు జరిపేందుకు, తక్కువ మొత్తంలోనూ కొనుగోలు చేసే సదుపాయం ఉంటుంది. అంతేకాదు, ఎలక్ష?ట్రనిక్ రూపంలో ఉన్న మీ బంగారాన్ని అవసరమైతే లోహంగానూ మార్చుకోవచ్చు. మరో స్టాక్ ఎక్స్ఛేంజీ బీఎస్ఈ 2022 అక్టోబరులోనే ఈజీఆర్‌లను ప్రవేశపెట్టింది.

### కేజీ బంగారం డీమ్యాట్ రూపంలోకి..

ఈజీఆర్‌ల ద్వారా పసిడి వర్తకానికి సమగ్ర, పారదర్శక వ్యవస్థను సృష్టించడం, సమర్థవంతమైన ధర నిర్ధారణ, మెరుగైన మార్కెట్ కార్యకలాపాలకు వీలుకల్పించడంతో పాటు జువెలర్లు, రిఫైనర్లు, వర్తకులు, ఇన్వెస్టర్లు సహా సంబంధిత వర్గాల్లో విశ్వసనీయత పెంచడమే తమ ఉద్దేశమని ఎన్ఎసఈ వెల్లడించింది. అలాగే, కేజీ బంగారాన్ని విజయవంతంగా డీమెటీరియలైజ్ చేయడం జరిగిందని ఎక్స్ఛేంజీ తెలిపింది. బంగారం క్రయవిక్రయ లావాదేవీల్లో ఈజీఆర్‌ల ప్రవేశం కీలక పరిణామం కానుందని ఎన్ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (సీబీడీఓ) శ్రీరామ్ కృష్ణన్ అన్నారు.

# ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసులో ఉత్కంఠ...

# స్పోర్ట్స్

# ఏ జట్టు పరిస్థితి ఎలా ఉందంటే

- రసవత్తరంగా మారిన ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు
- పాయింట్ల పట్టికలో టాప్-4లో పంజాబ్, బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్
- రేసులోకి బలంగా పుంజుకున్న చెన్నై సూపర్ కింగ్స్
- ఢిల్లీ, కోల్‌కతా, ముంబై జట్లకు ప్రతి మ్యాచ్ 'డూ ఆర్ డై'
- అనేక జట్ల భవిష్యత్తును నిర్ధారించనున్న నెట్ రన్ రేట్

తెహల్కా, మే 6

ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు ఊహించని మలుపులతో అత్యంత రసవత్తరంగా మారింది. లీగ్ దశ ముగింపునకు వస్తున్నా, ఏ జట్టుకూ ఇంకా ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు కాలేదు. గణాంకాల ప్రకారం ఇంకా ఏ జట్టూ అధికారికంగా రేసు నుంచి నిష్క్రమించకపోవడంతో రాబోయే ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగనుంది. ముఖ్యంగా పాయింట్ల పట్టికలో జట్ల మధ్య స్వల్ప తేడాలు మాత్రమే ఉండటంతో నెట్ రన్ రేట్ కీలకంగా మారనుంది.

### అగ్రస్థానంలో పంజాబ్, బెంగళూరు

ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్లు పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. పంజాబ్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, బెంగళూరు 12 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లూ మెరుగైన నెట్ రన్ రేట్‌ను కలిగి ఉండటం వారికి కలిసొచ్చే అంశం. పంజాబ్ తన మిగిలిన 5 మ్యాచ్‌లలో 2 గెలిస్తే సులభంగా అర్హత సాధిస్తుంది. ఇక, ఆర్‌సీబీ (1.420)కి ఉన్న భారీ నెట్ రన్ రేట్ వారి ప్రధాన బలం. వారు 2-3 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయం.

### మధ్యలో తీవ్ర పోటీ.. పుంజుకున్న చెన్నై

సన్‌రైజర్స్ హైదరాబాద్ , రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్), గుజరాత్ టైటాన్స్ (జీటీ) జట్లు కూడా 12 పాయింట్లతో టాప్ జట్లకు గట్టి పోటీ ఇస్తున్నాయి. అయితే, ఈ మూడు జట్లు పంజాబ్, బెంగళూరు కంటే ఒక మ్యాచ్ అదనంగా ఆడాయి. హైదరాబాద్, రాజస్థాన్ పాజిటివ్ రన్ రేట్‌తో మెరుగైన స్థితిలో ఉండగా, గుజరాత్ టైటాన్స్ నెగటివ్ రన్ రేట్‌తో (-0.147) ఇబ్బంది పడుతోంది. జీటీ ప్లేఆఫ్స్ చేరాలంటే రాబోయే మ్యాచ్‌లలో భారీ విజయాలు నమోదు చేయాల్సి ఉంటుంది. మరోవైపు, సీజన్‌ను నెమ్మదిగా ప్రారంభించిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) చివరి నాలుగు మ్యాచ్‌లలో మూడు గెలిచి రేసులోకి బలంగా పుంజుకుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని ఈ జట్టు, మిగిలిన 4 మ్యాచ్‌లలో కనీసం 3 గెలవడం ద్వారా 16 పాయింట్లతో ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. సీఎస్‌కేకి ఉన్న పాజిటివ్ నెట్ రన్ రేట్ (o0.151) చివరి దశలో వారికి ఉపయోగపడవచ్చు.




### ఇకపై ప్రతి మ్యాచ్ కీలకమే

ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), ముంబై ఇండియన్స్ (ఎంఐ) జట్ల పరిస్థితి క్లిష్టంగా మారింది. ఢిల్లీకి ఇకపై ఒక్క ఓటమి కూడా వారి అవకాశాలను దెబ్బతీస్తుంది. మిగిలిన అన్ని మ్యాచ్‌లు గెలిస్తేనే వారికి అవకాశం ఉంటుంది. కోల్‌కతా, ముంబయి జట్లు కూడా దాదాపు ఇదే పరిస్థితిలో ఉన్నాయి. ఈ జట్లు మిగిలిన అన్ని మ్యాచ్‌లు గెలవడంతో పాటు ఇతర జట్ల ఫలితాలు కూడా తమకు అనుకూలంగా రావాలని కోరుకోవాలి. ఈ మూడు జట్లకు వారి నెగటివ్ నెట్ రన్ రేట్ పెద్ద అవరోధంగా మారింది. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) అద్భుతంగా రాణించి మిగిలిన అన్ని మ్యాచ్‌లు గెలిచినా, వారి అత్యంత దారుణమైన నెట్ రన్ రేట్ (-1.076) కారణంగా ప్లేఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యం. మొత్తం మీద రాబోయే రెండు వారాలు అభిమానులకు అసలైన టీ20 మజాను పంచనున్నాయి. ప్రతి పరుగు, ప్రతి వికెట్ పాయింట్ల పట్టికను, జట్ల భవిష్యత్తును మార్చే అవకాశం ఉండటంతో ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగడం ఖాయం.

## వీఐపీ టికెట్ల రగడ: బెంగళూరులో ఫైనల్ నిర్వహణ పై బీసీసీఐ పునరాలోచన



తెహల్కా, మే 6

ఐపీఎల్ 2026 సీజన్ తుది అంకానికి చేరుకుంటున్న వేళ, ఫైనల్ మ్యాచ్ వేదికపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. కర్ణాటకలో ఎమ్మెల్యేలకు ఉచిత టికెట్ల కేటాయింపుపై చెలరేగిన వివాదం కారణంగా, ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుంచి మరో నగరానికి తరలించే యోచనలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, గత సీజన్ విజేత హోమ్‌గ్రౌండ్‌లోనే ఫైనల్ నిర్వహించడం ఆనవాయితీ. ఈ లెక్కన డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సొంతగడ్డ అయిన చిన్నస్వామి స్టేడియంలోనే ఫైనల్ జరగాల్సి ఉంది. అయితే, "మేము ప్రజాప్రతినిధులం, వీఐపీలం, క్యూలో నిల్చోలేం" అంటూ కొందరు ఎమ్మెల్యేలు ఉచిత టికెట్ల కోసం డిమాండ్ చేయడం వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంపై బీసీసీఐ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఈ వివాదం పై కర్ణాటక ప్రభుత్వం స్పందించి, ప్రతి ఎమ్మెల్యేకు మూడు టికెట్లు కేటాయిస్తామని సర్దిచెప్పే ప్రయత్నం చేసింది. అయినప్పటికీ, ఈ రాజకీయ రగడ ఫైనల్ వంటి మెగా ఈవెంట్ నిర్వహణకు ఆటంకం కలిగించవచ్చని బీసీసీఐ భావిస్తోంది. "టికెట్ల సమస్యకు పరిష్కారం లభించకపోతే, ఫైనల్ వేదికను మరో నగరానికి తరలిస్తాం" అని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ప్లేఆఫ్ మ్యాచ్‌లను పంజాబ్, కర్ణాటక రాష్ట్రాల్లో నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, ఫైనల్ వేదిక పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# ‘వలతు వశతే కల్లన్’ (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ

తెహల్కా, మే 6

ఈ ఏడాది మలయాళంలో అందరిలో ఆసక్తిని రేకెత్తించిన మల్టీస్టారర్ సినిమాగా ‘వలతు వశతే కల్లన్’ కనిపిస్తుంది. జోజూ జార్జ్ – బిజూ మీనన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. ‘దృశ్యం’ సిరీస్ తో వరుస విజయాలను అందుకుంటూ వెళుతున్న జీతూ జోసెఫ్ కి మంచి క్రేజ్ ఉంది. అలాంటి ఆయన రూపొందించిన ఈ సినిమా, ఈ ఏడాది జనవరి 30వ తేదీన థియేటర్లకు వచ్చింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో నిర్మితమైన ఈ సినిమా, ఏప్రిల్ 15 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. రీసెంటుగా తెలుగు ఆడియో అందుబాటులోకి వచ్చింది. ‘కాలడి’ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐగా ‘ఆంటోని’ (బిజూ మీనన్) పనిచేస్తూ ఉంటాడు. ఆ ప్రాంతానికి చెందిన రాజకీయనాయకుడు మురళి చేతిలో మనిషి ఆంటోని. అందువలన మురళి కొడుకు ‘రాజీవ్’ చేసే తప్పులను ఎప్పటికప్పుడు కప్పిపుచ్చుతూ వెళుతుంటాడు. అలాంటి వాటిలో ‘దీప్తి’ కేసు కూడా ఒకటి. అయితే రాజీవ్ తో చేరి తన కొడుకు ‘ఫిలిప్’ కూడా చెడిపోతున్నాడనే ఒక ఆందోళన ఆంటోనికి ఉంటుంది. ఈ విషయంలో అతను ఫిలిప్ ను ఎంతగా మందలించినా ప్రయోజనం లేకుండా పోతుంది. అలాంటి పరిస్థితులలోనే ఆ పోలీస్ స్టేషన్ కి ‘శామ్యూల్’ (జోజూ జార్జ్) వస్తాడు. తన కూతురు ‘లా’ చేసిందనీ, కార్లో ఇంటి నుంచి బయల్దేరిన ఆమె ఆ తరువాత కనిపించకుండా పోయిందని చెబుతాడు. దీప్తి హత్య కేసుకు సంబంధించిన విషయంలో, తనకి రాజీవ్ నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నట్టుగా తనతో కూతురు చెప్పిందని అంటాడు. తన కూతురును కాపాడమని కోరతాడు. అతను ఎథికల్ హ్యాకర్ కావడంతో, ఆంటోని ఆలోచనలో పడతాడు. అయితే ఆ తరువాత ఓ నిర్జన ప్రదేశంలో శామ్యూల్ కూతురు డెడ్ బాడీ దొరుకుతుంది. దీప్తి కేసు విషయంలో తన కూతురు సీఐ ఆంటోనికి వ్యతిరేకంగా పనిచేస్తుందనే విషయం అప్పుడే శామ్యూల్ కి అర్థమవుతుంది. తన కూతురు చనిపోవడం వెనుక ఆంటోని హస్తం ఉండొచ్చని భావిస్తాడు. అప్పుడు శామ్యూల్ ఏం చేస్తాడు? అసలైన




నేరస్థులను చట్టానికి అప్పగించడానికి అతను ఎంచుకున్న మార్గం ఏమిటి? అనేది కథ. ‘వలతు వశతే కన్నన్’ అంటే, ‘కుడి పక్కన ఉన్న దొంగ’ అని అర్థం. సాధారణంగా నేరం చేసినవారి కోసం పోలీసులు ఎక్కడెక్కడో వెదుకుతూ ఉంటారు. ఆ నేరస్థుడు పక్కనే ఉన్నప్పుడు, వాడిని కనిపెట్టడం .. పట్టుకోవడం మరింత కష్టమవుతూ ఉంటుంది. ఆ అర్థంలో పెట్టిన టైటిల్ ఇది. సాధారణంగా అధికారం తమ చేతిలో ఉంది కదా అని కొంతమంది పోలీస్ లు, చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉంటారు. స్వార్థపరులైన రాజకీయ నాయకులు చెప్పినట్టుగా వింటూ, వాళ్లకి అండగా నిలబడుతుంటారు. ఇక దారితప్పిన తండ్రుల బాటలోనే వారి పిల్లలు కూడా నడుస్తుంటారు. తమ పిల్లలు చేసే నేరాలు బయటికి రాకుండా, వాళ్ల తండ్రులు మేనేజ్ చేస్తుంటారు. అలాంటి వాళ్లను వెతుక్కుంటూ సరైనవాడు ఒకడు వస్తే ఎలా ఉంటుందనేదే ఈ కథ. సాధారణంగా ఎవరైనా సరే తమకి అన్యాయం జరిగిందని చెప్పడానికి పోలీస్ స్టేషన్ కి వెళతారు.

# జాన్వీ కపూర్ పెళ్లి వార్తల పై తండ్రి బోనీ కపూర్ స్పందన

తెహల్కా, మే 6



ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, వ్యాపారవేత్త శిఖర్ పహారియాల పెళ్లిపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి నిర్మాత బోనీ కపూర్ తెరదించారు. జాన్వీ ప్రస్తుతం పెళ్లి చేసుకునే ఉద్దేశంలో లేదని, వస్తున్న వార్తలన్నీ పుకార్లేనని ఆయన తేల్చి చెప్పారు. వీరిద్దరూ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో లేదా తిరుమల శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోబోతు న్నారంటూ కొంత కాలంగా నెట్టింట పెద్ద ఎత్తున వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఈ తరుణంలో బోనీ కపూర్ ఇచ్చిన క్లారిటీతో ఈ పుకార్లకు ప్రస్తుతానికి బ్రేక్ పడినట్లయింది. వ్యక్తిగత విషయాలను పక్కన పెడితే, జాన్వీ కపూర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో ఆమె బిజీగా గడుపుతున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన ఆమె నటిస్తున్న భారీ చిత్రం ‘పెద్ది’పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 2026 జూన్ నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. శిఖర్ పహారియాతో తనకున్న బంధం గురించి గతంలో మాట్లాడిన జాన్వీ, అతని ఉనికి తనకు ఎంతో ధైర్యాన్ని మరియు భద్రతను ఇస్తుందని ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఆమె తన పూర్తి దృష్టిని సినిమాలపైనే కేంద్రీకరించినట్లు ఆమె తండ్రి మాటలను బట్టి అర్థమవుతోంది.

# ‘మైసా’ కీలక షెడ్యూల్ పూర్తి.. గిరిజన యువతిగా రష్మిక

తెహల్కా, మే 6



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం ‘మైసా’కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. ‘మైసా’ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి ‘కాక్‌టెయిల్ 2’లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది. అలాగే విజయ్ దేవరకొండతో కలిసి ‘రణబాలి’ అనే పీరియడ్ డ్రామాలో కూడా ఆమె కనిపించనున్నారు.

# నితిన్ కొత్త సినిమా మొదలైంది.. హీరోయిన్, దర్శకుడు వీరే

తెహల్కా, మే 6



యంగ్ హీరో నితిన్ తన కొత్త సినిమాను నేడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్ల పై ఈ చిత్రం రూపొందనుంది. హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్‌ను వైభవంగా మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ఈ సినిమాతో సోము నర్రి అనే కొత్త దర్శకుడు టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. నితిన్ సరసన ‘అశోకవనంలో అర్జున కళ్యాణం’ ఫేమ్ రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించనున్నారు. ప్రస్తుతం ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ నెల రెండో వారం నుంచి మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. వరుస విజయాలతో జోరుమీదున్న సితార సంస్థ, ఈ చిత్రంతో నితిన్‌కు ఒక మంచి కమర్షియల్ హిట్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. త్వరలోనే సినిమా టైటిల్, ఇతర నటీనటుల పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.ఇ

# భీమ్లా నాయక్ డైరెక్టర్ సాగర్ కె చంద్ర చేతులు మీదుగా అగ్లీ స్టోరీ ట్రైలర్ విడుదల! మే 22 న ‘అగ్లీ స్టోరీ’ విడుదల!

తెహల్కా, మే 6

ప్రేమలోని చీకటి కోణాన్ని ధైర్యంగా చూపించే ‘అగ్లీ స్టోరీ’ ట్రైలర్ ఆకట్టుకునే విధంగా, తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ‘భీమ్లా నాయక్’ డైరెక్టర్ సాగర్ కె చంద్ర చేతులు మీదుగా ట్రైలర్ విడుదల అయ్యింది. నందు, అవికా గోర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంటెన్స్ నెరేషన్, బలమైన ఎమోషన్స్, ఊహించని ట్విస్టులతో నిండిన ఈ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. సంగీత దర్శకుడు శ్రావణ్ భరద్వాజ్ స్కోర్ ట్రైలర్‌ను మరింత ఆకర్షణీయం చేసింది. ఉత్కంఠ, ఆందోళన, ఆకర్షణ మూడింటినీ సమానంగా కలిపి రూపొందించిన ఈ ట్రైలర్ సినిమా విజయాన్ని ముందే సూచిస్తోంది. రియా జియా ప్రొడక్షన్ వాల్యూస్ చాలా అద్భుతంగా ఉండేలా సూచిస్తున్నాయి. ఈ సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో మూవీ టీం సినిమా ఔట్ పుట్ పై సంతోషం వ్యక్తం చేసింది. సినిమా పట్ల తమ నమ్మకాన్ని తెలియజేసింది. డైరెక్టర్ ప్రణవ స్వరూప్ మాట్లాడుతూ, “ప్రతి ప్రేమకు ఓ చీకటి వైపు ఉంటుంది. ఆ సత్యాన్ని బలంగా చెప్పడమే మా లక్ష్యం. నందు, అవికా నటన ఈ చిత్రానికి బలం చేకూర్చింది. మా ప్రొడ్యూసర్లు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారు ఈ సినిమా క్వాలిటీ విషయంలో నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. కచ్చితంగా ఈ సినిమా చూసి, ప్రేక్షకులు థియేటర్లలో మంచి అనుభవం పొందుతారు” అని తెలిపారు. అలాగే ట్రైలర్ లాంచ్ చేసిన సాగర్ కె చంద్ర గారికి కృతజ్ఞతలు తెలిపారు. హీరో నందు మాట్లాడుతూ, “ఈ పాత్ర నాకు కొత్త ఛాలెంజ్. ఆసక్తికరమైన థ్రిల్లింగ్ సీన్స్‌తో నిండిన స్టోరీ ఇది. అవికా మంచి ఎమోషనల్ డెప్త్ ఇచ్చింది. డైరెక్టర్ ప్రణవ గారు ఈ సినిమాని చాలా బాగా తీశారు. ప్రొడ్యూసర్లు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారు అద్భుతమైన నిర్మాణ విలువలు అందించారు. ప్రేక్షకులు ఈ




సినిమాని కచ్చితంగా ఆస్వాదిస్తారు” అని తన ఉత్సాహం చూపించారు. అవికా గోర్ మాట్లాడుతూ, “ఈ చిత్రం ద్వారా ప్రేమ యొక్క వాస్తవాలను చూపించాలనుకున్నాం. ట్రైలర్ చూశాక చాలా ఆనందంగా ఉంది. ఇంత అద్భుతమైన సినిమాలో అవకాశం రావడం నా అదృష్టం. డైరెక్టర్ ప్రణవ గారికి, నిర్మాతలు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారికి రుణపడి ఉంటాను. మే 22న థియేటర్లలో కలుద్దాం” అని అన్నారు. అలాగే ట్రైలర్ లాంచ్ చేసిన సాగర్ కె చంద్ర గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిర్మాతలు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారు మాట్లాడుతూ.. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. డైరెక్టర్ ప్రణవ పనితనాన్ని.. నందు, అవిక ప్రదర్శనలను ఎంతగానో మెచ్చుకున్నారు. అలాగే ఈ మూవీకి మొదటి నుంచి ఎంతో సహకారం అందించిన బెక్కం వేణు గోపాల్ గారికి, ట్రైలర్ లాంచ్ చేసిన సాగర్ కె చంద్ర గారికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాత బెక్కం వేణు గోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా కోసం టీం చాలా కష్ట



పడిందని, ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని, ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని అన్నారు. మూవీ టీంకి తన బెస్ట్ విషెస్ తెలిపారు. సాగర్ కె చంద్ర మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందని టీం ని కొనియాడారు. ఈ సినిమాని తప్పకుండా ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. మూవీ టీంకి తన బెస్ట్ విషెస్ తెలిపారు. నటీనటులు : నందు, అవికా గోర్, రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా మరియు ప్రజ్ఞా నయన్. బ్యానర్ : రియా జియా ప్రొడక్షన్స్. ప్రొడ్యూసర్ : సుభాషిని, కొండా లక్ష్మణ్ . కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: ప్రణవ స్వరూప్ . సహ నిర్మాతలు : రాజ్ నాగ్, అశ్విని శ్రీకృష్ణ . కెమెరా: శ్రీసాయికుమార్ దారా . ఎడిటింగ్ : శ్రీకాంత్ పట్నాయక్ .సంగీతం: శ్రవణ్ భరద్వాజ్ . ఆర్ట్ డైరెక్టర్ : విఠల్ కోసనం . పి ఆర్ ఓ: మధు వి ఆర్ . డిజిటల్ మీడియా : వారే మీడియా , డిజిటల్ దుకాణం.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com